ఆంగ్లానికి అందలం..తెలుగుకు మంగళం!

- నేటికీ విడుదలకాని సోషియో ఎకనమిక్ అవుట్‌లుక్ తెలుగు ఎడిషన్
- మార్చిలోనే వచ్చిన ఇంగ్లిష్ నివేదిక
- బుక్స్ ముద్రణలో ప్లానింగ్‌శాఖ వైఫల్యం
- పోటీ పరీక్షల అభ్యర్థులకు అన్యాయం



హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సోషియో ఎకనమిక్ అవుట్‌లుక్-2025 తెలుగు ఎడిషన్ విడుదలలో జాప్యం జరుగుతున్నది. ఈ నివేదిక ఇంగ్లిష్ ఎడిషన్ మార్చి నెలలోనే విడుదల కాగా, తెలుగు ఎడిషన్ నేటికీ విడుదల కాలేదు. ఫలితంగా పోటీ పరీక్షల అభ్యర్థులకు ప్రామాణిక పుస్తకాలు అందబాటులో లేక, నూతన గణాంకాలు లభించక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రణాళికాశాఖ బుక్స్ ముద్రణలో నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోషియో ఎకనమిక్ అవుట్‌లుక్.. రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరిస్థితులను విశ్లేషించి, ప్రభుత్వ విధానాలకు దిశానిర్దేశం చేసే కీలక డాక్యుమెంట్. ఇది పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులకు అత్యంత ముఖ్యమైన సమాచార సాధనం. గతంలో తెలంగాణ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం తెలుగు, ఇంగ్లిష్ రెండు భాషల్లో ఒకేసారి విడుదలవుతూ ఉండేది. తెలుగు, ఇంగ్లిష్ ఎడిషన్లు అందుబాటులో ఉంటే విదేశీ పెట్టుబడిదారులు, పరిశోధకులు, విశ్లేషకులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు గణాంకాలు, రాష్ట్ర ఆర్థిక సామాజిక పరిస్థితులు సులభంగా అర్థమయ్యేవి. అయితే, ఈ ఏడాది ఇంగ్లిష్ ఎడిషన్ మాత్రమే మార్చిలో విడుదల కావడంతో, తెలుగు మాధ్యమ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రెడీ చేస్తున్నాం: డైరెక్టర్

తెలుగు ఎడిషన్‌ను విడుదలకు చర్యలు తీసుకుంటున్నామని డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ (డీఈఎస్) డైరెక్టర్ రూఫస్ ధత్తం తెలిపారు. ఇంగ్లిష్ ఎడిషన్‌ను తెలుగులో అనువాదం చేసేందుకు నిపుణులకు పంపించామని చెప్పారు. అది పూర్తికాగానే 400-500 కాపీలు కావాలని ప్రింటింగ్ కోసం పంపిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ సోషియో ఎకనమిక్ సర్వే తెలుగు ఎడిషన్ జూన్ ఫస్ట్ వరకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నదని వెల్లడించారు.

ప్రతి బడ్జెట్ సమయంలోనే విడుదల

ప్రతి బడ్జెట్ సమయంలోనే తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకం విడుదల చేస్తారు. ఇంగ్లిష్‌లో, తెలుగులో కూడా ప్రచురిస్తారు. కానీ, ఇప్పటివరకు తెలుగు ప్రచురణ ముద్రించలేదు. కనీసం పీడీఎఫ్ కూడా విడుదల చేయలేదు. ఇలా అయితే నిరుద్యోగులు ఎలా చదువుకునేది. తెలుగు ఎడిషన్ లేకపోవడం వల్ల పరీక్షలకు సిద్ధపడేందుకు ఆటంకం ఏర్పడుతున్నది. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు ఉన్నపుడు మాత్రమే తెలుగు ప్రచురణ చేస్తారా? ప్రముఖ ప్రైవేటు సంస్థ మాత్రం ఇంగ్లిష్ ప్రచురణ విడుదలైన రెండు మూడు రోజుల్లోనే తెలుగు ఎడిషన్ ముద్రించింది. ఇది ఎలా సాధ్యం? గత ఏడాది కూడా ఇలాగే జరిగింది. ఆ ప్రైవేటు సంస్థ ప్రభుత్వానికి సంబంధించిన ఒక ప్రముఖ వ్యక్తిది. ఆయనకు లాభం చేకూర్చడానికే తెలుగు ఎడిషన్ ముద్రించడం లేదా? అనే అనుమానం మా నిరుద్యోగుల్లో కలుగుతున్నది.

ఝాన్సీరెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు

- రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి వ్యవసాయ భూమి కొనుగోలు
- ఫెమా నిబంధనల ఉల్లంఘన
- దేశ బహిష్కరణకు గురయ్యే నేరం
- జూన్ 19 లోపు వివరణ ఇవ్వాలన్న హైకోర్టు

ఝాన్సీరెడ్డికి హైకోర్టు జారీ చేసిన షోకాజ్ నోటీస్

తొర్రూరు, మే 21: కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి వివాదాస్పద భూమి కొనుగోలు విషయంలో హైకోర్టు షోకాజు నోటీసు జారీ చేసింది. 2017లో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరులో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి దంపతులు 75 ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం ఈ స్థలంలో శంకుస్థాపన చేయడంతో భూమి వ్యవహారం వెలుగుచూసింది. ఈ స్థలాన్ని విదేశీయురాలైన ఝాన్సీరెడ్డి ఎలా కొనుగోలు చేసిందని వర్ధన్నపేట, ఇల్లంద ప్రాంతానికి చెందిన దామోదర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గతంలో భారత పౌరసత్వాన్ని వదిలి అమెరికా పౌరసత్వం స్వీకరించిన ఝాన్సీరెడ్డి, విదేశీ మారక వ్యవహారాల చట్టం ప్రకారం వ్యవసాయ భూమి కొనుగోలు చేయడం నేరం. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు చూపి భూమిని కొనుగోలు చేశారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ పిటిషన్‌పై మే 1న హైకోర్టులో జడ్జి సీవీ భాస్కర్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై జూన్ 19లోపు వివరణ ఇవ్వాలని రెవెన్యూ అధికారులతోపాటు ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఫెమా చట్టం ప్రకారం విదేశీ పౌరులు వ్యవసాయ భూములు కొనుగోలు చేయడం నేరమని, గతంలో ఇలాంటి ఆస్తులను ప్రభుత్వమే స్వాధీనం చేసుకున్న దాఖలాలు ఉన్నాయని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ కేసుతో కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డి లీగల్‌గా చిక్కుల్లో పడ్డారు. న్యాయపరంగా ఈ వ్యవహారం ఏ దిశగా మలుపు తీసుకుంటుందన్నదే ఆసక్తికరంగా మారింది.

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
రంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15
ఇంద్రవానాగేంద్ర - జీడిమెట్ల 6.15,9.15PM
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,2.30PM
SVC శివశక్తి - కాప్రా 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 9.30PM
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
SVC యాదగిరి - సంతోష్‌నగర్ 6.30,9.30PM
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 2.15,9.15PM
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.15
సర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విఎల్ఎస్ శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.00
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
బిఆర్‌హైటెక్ - మాదాపూర్ 11.30,2.15,6.00,9.15
తాక్సూరి కాంప్లెక్స్ - ఇసిఐల్ 11.15,2.15,6.15,9.15
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.15,6.00,9.15
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 6.15,9.15
SVC సంగీత ఎ/సి - ఆర్‌సిపురం 6.00,9.15
శ్రీసాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి 6.30,10.00

ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.30,1.40,4.50,7.20,10.25
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.55,1.45,4.30,7.05,10.15
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.50,2.35,8.10,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.40,5.25,8.10,11.00
PVR ఇనిఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.20,2.05,7.35,10.20
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.15,11.50,2.00,5.35,7.35,10.20,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,1.55,7.35,10.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.50,2.35,5.20,7.45,10.30
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.20,2.05,4.50,7.45,10.30
PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి 12.20,2.45,5.30,8.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.55,2.40,5.25,8.10,10.55
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.30,5.00,7.45,10.30
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.10,1.55,5.15,7.55,10.40
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.45,1.35,3.45,4.25,6.45,7.20,10.10PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.00,1.00,1.50,4.40,6.20,7.50,10.20PM
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.20,2.50,5.50,8.20,11.05
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.20,11.20,1.10,2.10,4.00,5.00,6.50,7.50,9.40,10.40
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.15,11.15,2.15,4.20,5.15,7.15,8.15,10.10,11.10
Cinépolis సుధ - శాలిబండ 11.20,2.10,4.55,10.00
Cinépolis టివిఎన్ఆర్ - కొంపల్లి 10.10 11.35,12.55,1.50,2.25,3.40,5.15 6.25,7.15,8.05,9.10,10.55
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,7.35,10.20PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.30,2.15,5.00,7.45,10.30
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.10,5.05,10.50PM
INOX సత్యనెక్సిస్ మాల్ - కవాడిగూడ 11.30,2.15,5.00,7.45,10.30
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.40,2.25,5.10,7.55,10.40
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.30,11.45,1.15,2.30,3.50,5.15,6.30,8.00,9.10,10.45
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.10,4.40,7.40,10.40
మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ 11.00,1.40,4.30,7.40,10.40
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.10,1.40,4.30,7.50,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,1.00,1.50,4.40,6.20,7.50,10.20PM
లక్ష్మీధరసింహ - మియాపూర్ 11.10,1.55,8.05,10.20
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 2.30,6.30,10.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00,5.30,8.00,10.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.15,1.20,4.25,7.30,10.30
ASIAN పివిపి స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.30,7.45,10.45
ఏషియన్‌రాఖి - కాప్రా 10.30,1.20,4.30,7.30,10.35
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.15,1.20,4.45,7.40,10.15
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.40,6.30,9.30
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.30,6.00,9.00PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 12.15,2.50,5.50,8.10,10.50
షా కాంప్లెక్స్ - చింతల్ 11.30,2.30,6.00,6.30
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,1.45,4.45,7.30,10.20
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.30,4.35,7.35,10.30
జెపి ఎ/సి - చందానగర్ 10.40,1.40,4.25,7.20,10.20
GEETHA FILM DISTRIBUTORS

రేపే బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.30, 2.30,6.30,9.30
SVC యాదగిరి ఎ/సి- సంతోష్‌నగర్ 6.30,9.30PM
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30, 2.30,6.30,9.30
ఇంద్రవానాగేంద్ర -కర్మన్‌ఘాట్11.00,6.00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00, 2.00,6.00,9.00
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.00, 2.00,6.00,9.00
తాక్సూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐల్ 11.00, 2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00, 2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00, 2.00,6.00,9.00
సర్వేషన్ -ఖైరతాబాద్ 11.30,6.30
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం 11.00, 2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00, 2.00,6.00,9.00
సాయిరంగ -మియాపూర్ 11.15,6.00
విఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ 11.15, 2.30,6.00,9.15
సుష్మ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 2.15,6.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00,6.00,9.00
సర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30, 2.30,6.30,3.00
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.30, 2.30,6.30,9.30
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
గణేష్70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.15, 2.15,6.00,9.00
బిఆర్ హైటెక్ ఎ/సి - మాదాపూర్ 2.00,6.00
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్ 11.00, 2.00,6.00,9.00
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - లంగర్‌హౌస్ 11.00, 2.00,6.00,9.00

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 7.25 PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.00AM,10.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00AM,10.00PM
PVR ఇనిఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,7.20 PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.00,7.30 తమిళ్: 4.35
PVR గలేరియా - పంజాగుట్ట 2.05,10.20PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.05 AM,7.50 PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.10 AM,7.50 PM
PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి 11.15 AM,7.40 PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00AM,10.50PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.00AM,11.00PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 5.00,10.50PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 12.00, 7.45 PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 12.00, తమిళ్:7.45
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.25, 11.00 PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 5.45, 11.20 PM
Cinépolis సుధ - శాలిబండ 2.15, 7.50 PM
Cinépolis టివిఎన్ఆర్ - కొంపల్లి 1.35, 11.10 తమిళ్: 8.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00AM,7.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.50AM,10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.50AM,7.50PM
INOX సత్యనెక్సిస్ మాల్ - కూకట్‌పల్లి 2.15,10.40 PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.50, 10.30 PM
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.25,10.50, తమిళ్: 4.05
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.20,10.35 తమిళ్: 3.10
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00AM,7.30PM
మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ 11.00AM,7.30PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.00AM,7.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.25 PM
లక్ష్మీధరసింహ - మియాపూర్ 7.25 PM
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 2.00,7.30 PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 5.30,10.30 PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.15,4.30,7.30PM
ASIAN పివిపి స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.50,7.25,10.25
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.25,7.20,10.35
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.20,10.35, తమిళ్: 3.05
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.30,7.30,10.30
ఏషియన్‌రాఖి - కాప్రా 10.50,4.40,10.20
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,4.35,7.30
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.25,6.20,9.35
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.55,5.00 PM (తమిళ్) 8.00,11.00 PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.15 PM
టివోలి - సికింద్రాబాద్ 1.50,7.30 PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.10,1.45,4.30,10.20
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.15,4.25,10.20
జెపి ఎ/సి - చందానగర్ 10.40,1.25,7.20,10.35

ఒకేరోజు డీఈఈసెట్.. ఇంటర్ పరీక్షలు

- ఆందోళనలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ విద్యార్థులు

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ) : డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఎల్ఈడీ) కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే డీఈఈ సెట్ ప్రవేశ పరీక్షకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు అడ్డంకిగా మారాయి. రెండు పరీక్షలు ఒకే రోజు జరగనుండటంతో రెండింటికి హాజరయ్యే వారికి కొత్త చిక్కు వచ్చిపడింది. డీఈఈసెట్ ఎగ్జామ్ ఈ నెల 25న ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు గణితం పేపర్-2బీ, జువాలజీ పేపర్-2, హిస్టరీ పేపర్-2కు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్ సెకండియర్‌వారు సైతం డీఈఈసెట్ పరీక్షకు హాజరయ్యే అవకాశముంది. ఇంటర్ ఫెయిలైన వారితోపాటు, ఇంప్రూవ్‌మెంట్ రాసే వారికి రెండు పరీక్షలు ఒకే రోజు జరగనుండటంతో ఏదో ఒక పరీక్ష రాయలేని పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు చొరవ తీసుకొని ఏదో ఒక పరీక్షను వాయిదావేయాలని, తమకు న్యాయం చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- 5 నిమిషాల లేట్ ఎంట్రీకి ఓకే
- రెండు విడతల్లో జవాబుపత్రాల మూల్యాంకనం

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతిస్తామని ఇంటర్‌బోర్డు తెలిపింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని ఈ సారి రెండు విడతల్లో చేపడతారు. 29 నుంచి మొదటి విడత, 31 నుంచి రెండో విడత మూల్యాంకనం ప్రారంభంకానుంది.

ఇంటర్ ప్రవేశాల గడువు పొడిగింపు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల దరఖాస్తు గడువును మరొక రోజు పొడిగించారు.

బీఈడీ కాలేజీల్లోనూ యూజీ కోర్సులు

- కాలేజీలు, విద్యాసంస్థల విలీనానికి పచ్చజెండా
- మల్టీ డిసిప్లినరీ విధానంలో కోర్సుల నిర్వహణ
- మార్గదర్శకాలు జారీచేసిన ఎన్సీటీఈ

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ) : బీఈడీ కాలేజీల్లోనూ బీఏ, బీకాం, బీఎస్సీ వంటి డిగ్రీ కోర్సులు నిర్వహించుకోవచ్చని ఎన్సీటీఈ స్పష్టంచేసింది. ఒక విద్యాసంస్థ కనీసంగా రెండు కోర్సులు నిర్వహించవచ్చని వెల్లడించింది. మల్టీ డిసిప్లినరీ విధానంలో ఈ కోర్సులు నిర్వహించుకోవచ్చని సూచించింది. ఈ కోర్సుల నిర్వహణ కోసం కాలేజీలు, విద్యాసంస్థలను విలీనం చేసుకోవచ్చని ఎన్సీటీఈ ఇటీవల జారీచేసిన మార్గదర్శకాల్లో స్పష్టంచేసింది. ప్రస్తుతం బీఈడీ కాలేజీల్లో రెండేండ్ల బీఎడ్ కోర్సును మాత్రమే నిర్వహిస్తున్నారు. ఇటీవలి ఎన్సీటీఈ ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంను అందుబాటులోకి తేగా రెండేండ్ల బీఈడీని ఒకే ఏడాది పూర్తిచేయడం ఈ కోర్సు ప్రత్యేకత.

ఇండిగో విమానంలో భారీ కుదుపులు

భయంతో ప్రయాణికుల అరుపులు

శ్రీనగర్: ఢిల్లీ నుంచి శ్రీనగర్ వెళ్తున్న ఇండిగో విమానం మంగళవారం ఆకాశంలో తీవ్ర కుదుపులకు గురైంది. దీంతో పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)కి ఎమర్జెన్సీ సంకేతాలు పంపించారు. శ్రీనగర్‌కు సమీపిస్తుండగా వడగండ్ల వాన పడింది. దీంతో 6ఈ2142 విమానం నోస్ కోన్ దెబ్బతింది. విమానం సిబ్బంది చాకచక్యంగా శ్రీనగర్ విమానాశ్రయంలో మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు సురక్షితంగా దించగలిగారు. ఈ విమానంలోని ఓ ప్రయాణికుడు ఈ సంఘటనను వీడియో చిత్రీకరించారు. విమానం ప్రధాన భాగాన్ని వడగండ్లు తాకడం, క్యాబిన్ కుదుపులకు గురికావడం దీనిలో కనిపించింది. మరోవైపు ప్రయాణికులు తీవ్ర ఆందోళనతో ఏడుస్తూ, అరచినట్లు కనిపించింది.

ఆంధ్రా మూలాలున్న వారికి అందలం

- తెలంగాణ విద్యావేత్తలు, ప్రొఫెసర్లకు మొండిచెయ్యి
- విద్యావిధాన రూపకల్పనలో ఏపీ వారికే అగ్రతాంబూలం
- తెలంగాణ విద్యాకమిషన్ తీరుపై విమర్శలు

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో మళ్లీ ఉమ్మడి రాష్ట్రం నాటి పరిస్థితులు పునరావృతమవుతున్నాయి. కాంగ్రెస్ సర్కారు పాలనలో ఆంధ్రా మూలాలున్న వారిని అందలమెక్కిస్తున్నారు. తెలంగాణ భూమిపుత్రుల అవకాశాలను కొల్లగొడుతున్నారు. మన విద్యావేత్తలు, ప్రొఫెసర్లకు మొండిచెయ్యి చూపిస్తున్నారు. తాజాగా తెలంగాణ విద్యాకమిషన్ నియమించిన ఓ వర్కింగ్ గ్రూపును మొత్తం ఆంధ్రావాళ్లతో నింపేశారు. ఈ కమిటీలో ఒక్కరంటే ఒక్కరు కూడా తెలంగాణ వారు లేకపోవడం గమనార్హం. అది అత్యంత కీలకమైన తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనకు ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపు కావడం విశేషం.

వర్కింగ్ గ్రూపులో అంతా వారే

తెలంగాణ విద్యా విధానం రూపకల్పనకు విద్యాకమిషన్ తీవ్రంగా కసరత్తు చేస్తున్నది. ఇందులో భాగంగా క్వాలిటీ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌పై అధ్యయనానికి ఐదుగురు సభ్యులతో విద్యా కమిషన్ వర్కింగ్ గ్రూపును ఏర్పాటుచేసింది. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్ స్టడీస్ ప్రొఫెసర్ రేఖా పప్పు కన్వీనర్‌గా మరో నలుగురు సభ్యులుగా ఈ గ్రూపును ఏర్పాటుచేశారు. ప్రొఫెసర్ రేఖా పప్పు విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ న